


18-11-2019, conducted Books-exhibition the eve of National library-week. principal, B.V. Satya Murthy garu, all the staff members and students participated actively.

Scanned with OKEN Scanner




On 20.11.2019, conducted velidectory celebrations. All staff members & principal & students are participated. Smt. G. Sugnani, Librarian talk about "importance of libraries".




Finally, our college principal, B.V. Satya murthy garu & our staff members given the prizes to the winners.

Scanned with OKEN Scanner

20.11.2019,
రావులపాలెం.

# పత్రికా ప్రకటన

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రావులపాలెం నందు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ B. సత్యమూర్తి గారి అధ్యక్షతన "జాతీయ గ్రంథాలయ వారోత్సవాల" ముగింపు కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, వక్తృత్వము, పాటల పోటీలు, మరియు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సత్యమూర్తి గారు, అధ్యాపకులు P. కరుణశ్రీ మరియు T. శ్రీవరం గారు బహుమతులు అందించారు.

గ్రంథాలయాధికారిణి శ్రీమతి G. సుజ్ఞాని మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమాల గురించి వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యమ స్ఫూర్తులు అయ్యంకి వెంకట రమణయ్య గారి, వెలగా వెంకటప్పయ్య, గాడిచెర్ల సర్వోత్తమ రావుల గురించి వివరించారు. పుస్తక పఠనము అనే అలవాటును తప్పని సరిగా పెంపొందించుకొని గ్రంథాలయములను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

20/11/19
PRINCIPAL (FAC)
GOVT. DEGREE COLLEGE
RAVULAPALEM, E.G.Dist.

Scanned with OKEN Scanner

ఈనాడు
తూర్పుగోదావరి
మంగళవారం 19 నవంబరు 2019 12 పేజీలు

# గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.సత్యమూర్తి సూచించారు. రావులపాలెంలోని డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథాలయాధికారిణి సుజ్ఞాని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ వివిధ అంశాలను, సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకునేందుకు ఎన్నో పుస్తకాలు ఉన్నాయన్నారు. ఉద్యోగాల సాధనకు గ్రంథాలయాలు దోహదపడతాయన్నారు. అనంతరం పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టి.గాంధీ, రాజేశ్వరి, కరుణశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



ఆత్రేయపురంలో నాణేలను తిలకిస్తున్న వివిధ శాఖల అధికారులు



పుస్తకాల విశిష్టతను వివరిస్తున్న ప్రిన్సిపల్ సత్యమూర్తి తదితరులు

## ఘనంగా వారోత్సవాలు

**ఆత్రేయపురం:** ఆత్రేయపురం శాఖా గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వాడపల్లికి చెందిన విశ్రాంత ఉద్యోగి అల్లు రామకృష్ణ ఏర్పాటు చేసిన పురాతన నాణేలు, కరెన్సీ నోట్ల ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమాన్ని తహసీల్దారు ఎం.రామకృష్ణ ప్రారంభించి మాట్లాడారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాతి బుజ్జి, రాష్ట్ర వైకాపా రైతు విభాగ కార్యదర్శి చిలువూరి బాబిరాజు, మాజీ ఉప సర్పంచి చిలువూరి చిన్నవెంకటరాజు, ముదునూరి రామకృష్ణవర్మ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి 24|7
తూర్పుగోదావరి
మంగళవారం । 19 । నవంబర్ । 2019
గరిష్ఠం 29.0 / కనిష్ఠం 20.0

## కళాశాలలో పుస్తక ప్రదర్శన

రావులపాలెం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ బి.సత్యమూర్తి ప్రారంభించారు. పుస్తకాలను చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆ ప్రదర్శనలో ఉంచిన పుస్తకాల విశిష్టతను తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.గాంధీ, అధ్యాపకుడు ఏ.రాజేశ్వరి, పి.కరుణశ్రీ పాల్గొన్నారు.

Scanned with OKEN Scanner